క్లుప్తంగా

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నడిగూడెం : అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రత్నవరంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు జొన్నలగడ్డ వీరగోవిందు, పోలంపల్లి వీరబాబు, కన్నెబోయిన శ్రీను, పోలంపల్లి నాగేశ్వరరావు, కురాకుల వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

యోగా పోటీల్లో యశస్వినికి ప్రథమ బహుమతి



బహుమతితో యశస్విని, గురూజీ తమ్మర నర్సింహారెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన యశస్విని విజయవాడలోని దత్తక్రియ యోగా ఇంటర్ నేషనల్ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 15, 16తేదీల్లో నిర్వహించిన యోగాసనాల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి సాధించింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఈ పోటీల్లో పాల్గొనగా పట్టణంలో అనుష్టాంగ యోగా శిక్షణ కేంద్రంలో గురూజీ తమ్మర నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యశస్విని యోగాసనాలు వేసి ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి చేతులమీదుగా ఆమె షీల్డ్, ప్రశంసపత్రం అందుకున్నారు. దీంతో పట్టణానికి చెందిన పలువురు ఆమెను అభినందించారు.

అడవిని సందర్శించిన సైంటిఫిక్ ఆఫీసర్స్



అడవిలో అసోం సైంటిస్టుల బృందం

మోతె : మోతె మండల పరిధిలో రాఘవాపురం గ్రామంలో జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ సృష్టించిన 70ఎకరాల అడవిని ఆదివారం అసోం రాష్ట్రానికి చెందిన బైయో డైవర్సిటీ బోర్డు , మజెదుల్ ఇస్లామ్ టెక్నికల్ అప్రూయర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా అడవిని పెంచడం చాలా బాగుందన్నారు. అనంతరం అడవిలోని పక్షులు, చెట్లు, పూల మొక్కలు గురించి దుశ్చర్ల సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. సందర్శించిన వారిలో అస్సాం టీం లీడర్ డాక్టర్ ఓయినం సునంద దేవి, టెక్నికల్ అసిస్టెంట్ రూపాలి బార్మాన్, ఉపేందర్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

నేరేడుచర్ల : మహిళలు స్వశక్తితో ఎదగాలని నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, సభ్యులు క్రాంతికుమార్, యుసూఫ్, ఆదినారాయణ తదితరులున్నారు.

సభను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : మండల కేంద్రంలో అక్టోబర్ 3న నిర్వహించే ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి సింహాద్రి, నాయకులు రావుల సత్యం, లక్ష్మి, పవన్ తదితరులున్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం గర్వకారణం

కోదాడరూరల్ : మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన ఆత్కూరి కొండలు కుమార్తెలు నీలిమా, సంధ్య ఎంబీబీఎస్ ర్యాంకులు సాధించి కొత్తగూడెం, వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా వారిని ఆదివారం గ్రామంలో సర్పంచ్ పొట్టా శ్రీవిజయకిరణ్, ఆలయ కమిటీ చైర్మన్ కామిశెట్టి నర్సింహరావు అభినందించి సన్మానించారు. ఒకే ఇంటి నుంచి ఇద్దరు మెడికల్ సీట్లు సాధించడం తమ గ్రామానికే గర్వకారణమన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలి

మఠంపల్లి : రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలంతా కృషిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ బూత్ స్థాయి కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు మన్నెం శ్రీనివాసరెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, కొండానాయక్, శ్రీహరి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, అబ్దుల్‌నబీ, మచ్చ వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

చిలుకూరు : జిల్లాలోని ఆయా గ్రామాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా మండలంలోని కొండాపురం గ్రామం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆదివారం గ్రామ సర్పంచ్ వేనేపల్లి సుగుణమ్మ, గ్రామ పంచాయితీ కార్యదర్శి కార్తీక్‌రెడ్డి సూర్యాపేట పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసినందుకుగాను అవార్డు రావడం పట్ల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపీడీఓ ఈదయ్య, తహసీల్దార్ సరిత, ఎంపీఓ ఇబ్రహీం, మండల నాయకులు, అధికారులు అభినందనలు తదితరులు తెలిపారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారం గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ (2023) అవార్డు దక్కింది. ఈ అవార్డును ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ సర్పంచ్



చిలుకూరు : మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ సుగుణమ్మ

అన్నెం శిరీషాకొండారెడ్డి అందుకున్నారు. గ్రామానికి జిల్లా స్థాయిలో రావడం పట్ల ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

శ్రీరంగాపురం గ్రామానికి ఉత్తమ అవార్డు..

నడిగూడెం : మండలంలోని శ్రీరంగాపురం గ్రామం కేంద్ర ప్రభుత్వం అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ సమైఖ్యత దినోత్సవంలో భాగంగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గ్రామ సర్పంచ్ ఎల్.నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి ప్రత్యూ



హుజూర్‌నగర్‌రూరల్ : మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ అన్నెం శిరీష



నడిగూడెం : ఉత్తమ అవార్డు అందుకుంటున్న శ్రీరంగాపురం సర్పంచ్ నాగేశ్వరరావు

షకు అవార్డు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, డీఆర్‌డీఓ పీడీ సుందరి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ యర్రయ్య, ఏపీఓ నగేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై చేరికలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెరువు : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నుంచి 150కుటుంబాల వారు ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పార్టీలోకి రావడం ఆనందదాయకమన్నారు. నాలుగేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మార్పు కోసమే ప్రజా సేవకే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య, సర్పంచ్ శంకర్‌రెడ్డి, బాల వెంకటరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, జనిగ సైదులు, ఇమ్రాన్, శ్రీనివాస్, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదినం

హుజూర్‌నగర్ : పట్టణంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, నాయకులు కుందూరు కోటిరెడ్డి, దుండిగాల యల్లయ్య, రామరాజు, సతీష్,



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

పుల్లయ్య, గోపి, ఉమామహేశ్వరరావు, సోమయ్య, శ్రీను, శ్రీను, గోపాల్, శంభిరెడ్డి పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని వారసత్వంగా కొనసాగించాలి



మునగాల : మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

మునగాల : నాడు తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని నేటి తరం కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం మండంలోని జగన్నాథపురంలో కోదాడ నియోజకవర్గ స్థాయి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభను జిల్లా కమిటీ సభ్యుడు బుర్రి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాడు కమ్యూనిస్టుల నాయకత్వాన సాగిన పోరాటానికి సంబంధంలేని బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు తప్పుడు వాదనలు చేస్తున్నాయని అన్నారు. నేడు బీజేపీ ఆ పోరాటాన్ని మతరంగు పూసి హిందూ, ముస్లిం మధ్య ఘర్షణగా సృష్టిస్తుందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణలో రాచరిక పాలన అంతమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగణుపుల ముత్యాలు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు షేక్ సైదా, వీరబోయిన వెంకన్న,



నేరేడుచర్ల : అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జూలకంటి కొండారెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, డి.స్టాలిన్‌రెడ్డి, చిలుకూరు మండల పార్టీ కార్యదర్శి నాగేటి రాములు, వెంకటాద్రి, మహిళా శాఖ కార్యదర్శి షేక్ ఖాజాబీ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, పలువురు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

నేరేడుచర్ల : వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. ఆదివారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో సాయుధ పోరాటాల అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించి మాట్లాడారు. నైజాం ప్రభుత్వం దౌర్జన్యాలకు 4వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు వీర మరణం పొందారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అల్వాల శ్రీధర్, బాబురావు, రాణమ్మ, రాములమ్మ, రవి, సతీష్, నగేష్, సైదులు తదితరులున్నారు.

సెప్టెంబర్ 17ముమ్మాటికీ తెలంగాణ విద్రోహదినమే

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు

మునగాల : సెప్టెంబర్ 17ముమ్మాటికీ విద్రోహదినమేనని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్రోహ దినంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణలో పదిలక్షల ఎకరాల భూమిని పంచి మూడు వేల గ్రామాల్లో గ్రామరాజ్యాలు ఏర్పాటు చేశారన్నారు. నిజాం ప్రభుత్వంలోని రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ జమిందార్, భూస్వామ్య ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. కమ్యూనిస్టుల వెంట ప్రజలు ఉన్నారనే అక్కసుతో దాడులు చేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ కమ్యూనిస్టుల ఆధీనంలోకి వెళ్తుందనే కుట్రతోనే కమ్యూనిస్టులను ఊచకోత కోశారన్నారు. కావున సెప్టెంబర్ 17ముమ్మాటికీ విద్రోహదినమేనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి ధరావత్ రవి, పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఉదయగిరి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్‌రావు, కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు డి.సైదులు, బాలయ్య, వై.సైదులు, బ్రహ్మం, వెంకన్న, వెంకటనర్సు, మల్లారెడ్డి, తిరపయ్య, కోటయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా



మునగాల : మాట్లాడుతున్న కోటేశ్వరరావు

నియోజకవర్గ అధ్యక్షుడు వాసా పల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్రోహ దినోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో హుస్సేన్, కరుణాకర్, నర్సమ్మ, భవానీ, ఫాతిమా, జాహ్నవి, అలివేలు, నమ్రత, లక్ష్మమ్మ, దేవయ్య, తదితరులున్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మోహన్, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, అశోక్, కోటేశ్వర్‌రావు, నరేందర్‌రెడ్డి, శ్రీను, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ కార్యాలయంలో త్రివర్ణ ప్రతాకాన్ని ఎగురవేసి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, నాయకులు



నేరేడుచర్లలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



హుజూర్‌నగర్ : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

రామకృష్ణ, రాంబాబు, శీను, హరి, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో విమోచన దినోత్సవం

కోదాడరూరల్ : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకర్ జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు, నంబూరి సూర్యం, కొల్లు వెంకటేశ్వరరావు, వేమూరి సురేష్, కొండల్, నాగేశ్వరరావు ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి



చిలుకూరులో పూజలు చేస్తున్న పూజారులు, పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని లింగగిరోడ్డులో గల శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి అభిషేకం, ధ్వజస్తంభ పూజ యజ్ఞం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాల వినియోగం గావించారు. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షుడు తాళ్లూరి హనుమాచారి, గౌరవాధ్యక్షులు చేపూరి నరసింహచారి, రాగి శ్రీనివాస్, నవీన్, శ్రీనివాసచారి, బ్రహ్మచారి, శ్రీనివాసచారి, వెంకటాచారి, నరేష్, శివదుర్గ, వెంకటాచారి, పలువురు విశ్వబ్రాహ్మణులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీవిశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ ఇనుగుర్తి వీరాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణచారి, దేవాలయ అర్చకులు బాణాల లక్ష్మణాచారి, జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షురాలు కతోజు నాగమణి, మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు తడకమళ్ల



గరిడేపల్లిలో విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న భక్తులు

శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు ముత్యాల కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి బాణాల మల్లాచారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మచారి, సంఘం సభ్యులు వెంకటేశ్వర్లు, ముత్యాల నరసింహాచారి, ముత్యాల వెంకటేశ్వర్లు, ముత్యాల జనార్దన్, ముత్యాల శివ, ముత్యాల ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి హోమం

చిలుకూరు : మండలంలోని దూదియాతండాలో, చిలుకూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయాచారీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్యఅన్నదాన సత్రం అధ్యక్షుడు ఉద్దోజు సత్యనారాయణచారి-ఈశ్వరమ్మ దంపతులు, నాగార్జున, వెంకటాచారి, బ్రహ్మచారి, దేవులపల్లి వెంకటాచారి, కనకాచారి, ఆకారపు శ్రీనివాస్‌చారి, సీతయ్య, శ్రీనివాస్‌చారి, లోకేంద్రాచారి, సత్యనారాయణచారి, యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని ఆరాధించే పండుగ.. వినాయక చవితి



హుజూర్‌నగర్ : మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

హుజూర్‌నగర్ : ప్రకృతిని ఆరాధించే పండుగ వినాయక చవితి అని అనుష్టాన యోగా కేంద్రం గురువు తమ్మర నరసింహారెడ్డి అన్నారు. మట్టి విగ్రహాలను పూజించాలని, పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో 50మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామిని పూజకు వినియోగించే పత్రీ, పువ్వులు అన్ని ప్రకృతి సిద్ధమైనవని, వినాయకుడి ప్రతిమను కూడా మట్టిదే ప్రతిష్ఠించి పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్నారు. కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు సులువ శ్రీను, చంద్రశేఖర్, రేణుక, ఉమ, మమత, కృష్ణ, లక్ష్మణ్, జానకిరాములు, ఉపేందర్, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ

నేరేడుచర్ల : మండల కేంద్రంలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వీరేల్లి శ్రీలత మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ క్యాబినెట్ ట్రెజరర్ రాజకొండ విజయలక్ష్మి, కోటేశ్వర్‌రావు, సంధ్య, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లు, మోహన్, నటరాజ్, సత్యనారాయణ, పరమేశం తదితరులున్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

అనంతగిరి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 150విగ్రహాలను ఆదివారం బీఆర్‌ఎస్ యువ నాయకుడు బుర్ర ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో అందించినట్లు తెలిపారు.

కులమతాలకు అతీతంగా సేవ చేస్తా

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరికి సేవా చేయడానికి వచ్చానని ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అన్నారు. ఆదివారం పట్టణంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల వారికి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మెరుగైన అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



కోదాడరూరల్ : దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోదాడరూరల్ : ఈనెల 18నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు మాదిగ అన్నారు. బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష ఆదివారం 9వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో గంధం కోటయ్య, సత్యరాజు, పంది బ్రహ్మం, తరుణ్, మహేష్ ఉన్నారు.

చిలుకూరు : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమాలు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్‌మాదిగ, మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీను, వడ్డేపల్లి రామకృష్ణ, లచ్చయ్య, బాలు, వీరబాబు, సైదులు, సిద్దు, చిరంజీవి, శంకర్, విశాల, గోపి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

మునగాల : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈనెల 8నుంచి మండల కేంద్రంలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఆరో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అంజయ్య, మండల శాఖ అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ, రవి మాదిగ, అశోక్ మాదిగ, ఏసుబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

మఠంపల్లి : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం 8వరోజు కొనసాగింది. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవపంగు బాబు, చిలక దేవభిక్షం, ప్రసాద్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలి




సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

నేరేడుచర్ల : ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అరిబండి భవనంలో నిర్వహించిన సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ విద్యా సంవత్సరంలో పెంచిన విధంగా వేతనాలను అందించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు కూడా తక్షణమే చెల్లించాలన్నారు. ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మీలా రాంమ్మూర్తి, అధ్యక్షుడు సైదులు, కార్మిక సంఘం జిల్లా నాయకులు నగేష్, నాయకులు కాశీ, అంజి తదితరులున్నారు.

జానపద కళాకారుడు రామస్వామికి నంది అవార్డు

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన జానపద కళాకారుడు యరగాని రామస్వామి నంది అవార్డు అందుకున్నారు. దివంగత సినీ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీ నిర్మాత, దర్శకుడు సముద్రాల వేణుగోపాలచారి, సినీ నటి



అవార్డు అందుకుంటున్న యరగాని రామస్వామి

నిరోష చేతుల మీదుగా ఆయన నంది అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రంజిత్, మొగుళ్లపల్లి ఉపేందర్, సినీ నటి నిషాప్రనిషా, షేక్ రఫీ అహ్మద్, వీరభోగ వసంత రాయలు, అఖిల్, త్రియన్‌గౌడ్, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి అవార్డు



అనిల్‌కుమార్‌కు అవార్డు అందజేస్తున్న మంత్రి

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చిత్తలూరి అనిల్‌కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి ఆయనకు సూర్యాపేటలో అవార్డు అందజేశారు. దీంతో అనిల్‌కుమార్‌ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడాకారులకు అభినందనలు

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌కు చెందిన పలువురు క్రీడాకారులు షేక్.నఫీజ (షాట్‌పుట్), ఎ.ఇందు (100 మీటర్లు), బి.సుప్రజ (షాట్‌పుట్), టి.స్ఫూర్తి (షాట్‌పుట్), బి.కావేరి (కబడీ) జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారు ఈనెల 21, 22తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆదివారం ప్రిన్సిపాల్ షేక్.షరీఫ్, ఉపాధ్యాయులు అభినందించారు.

రేపు క్రీడల సమాఖ్య రెజ్లింగ్ ఎంపిక పోటీలు

మునగాల : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో 67వ పాఠశాలల క్రీడల సమాఖ్య రెజ్లింగ్ ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహించనున్నట్లు సూర్యాపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) సెక్రటరీ ఎండీ.ఆజాంబాబా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు అండర్-14విభాగంలో 2010జనవరి ఒకటవ తేదీ తర్వాత, అండర్-17విభాగం వారు 2007జనవరి ఒకటవ తేదీ తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులని, వివరాలకు 9703269840ను సంప్రదించాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోదాడరూరల్ : తెలంగాణ నుంచి ఏపీకి అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం రాత్రి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్ర సరిహద్దు అయిన రామాపురం క్రాస్‌రోడ్‌లో రాత్రి వాహనాలను తనిఖీ చేస్తుండగా దోస్త్ వాహనంలో బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. ఏపీలోని కాకినాడకు చెందిన వీరబాబు, రామకృష్ణ కోదాడ ప్రాంతంలోని పలు గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముకునేందుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి ఆదివారం ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.